# జాబాలోపనిషత్తు

– డా. కోగంటి రామానుజాచార్యులు

**ఉపోద్ఘాతము :–**

అథర్వవేదాంతర్గత జాబాలోపనిషత్తులో ఆత్మతత్త్వజ్ఞానం ప్రతిపాదించబడినది. బృహస్పతి – యాజ్ఞవల్క్య – అత్రిమహర్షుల సంవాదముగా లోకానికి అందినది.

యాజ్ఞవల్క్యమహర్షి, ఒకానొకసందర్భంలో దేవగురువగు బృహస్పతులవారిని సమీపించి, వేదాంత విజ్ఞానాభిలాషియై ఇలా ప్రశ్నించారు. హేబృహస్పతీ! వేదాంతశాస్త్రములో, "దేహమే దేవాలయము. ఈదేహములో 'కురుక్షేత్రము' అనే ముఖ్యప్రదేశము, ప్రవేశద్వారము ఉన్నది"... అని అంటారు కదా, ఆ 'కురుక్షేత్రము' అను యోగస్థానము గురించి వివరించమని అడుగగా, ఏదైతే దేవతలకు, దైవోపాసకులకు పరమాత్మ సందర్శనస్థానమో, సర్వభూతజాలమునకు పరబ్రహ్మముయొక్క సాక్షాత్కారమునకు పవిత్ర దివ్యక్షేత్రమైయున్నదో, 'బద్ధులగుజీవులు విముక్తికై ఆశ్రయించి విడువని ఉత్తమప్రదేశము అవిముక్తము' అని చెప్పబడుచున్నదో, అదియే కురుక్షేత్రము! ఆత్మ యొక్క స్వగత ద్వితీయ కల్పనాస్థానమే కురుక్షేత్రము. ఈ జీవుడు ఎక్కడకువెళ్ళినా, ఏ ఆశ్రమంలో ఉన్నా కూడా తనయందలి కురుక్షేత్రస్థానమును గుర్తించాలి! ఏ స్థానమైతే "**ఇదమ్ కురుక్షేత్రమ్–దేవానామ్ దేవయజనమ్, సర్వేషామ్ భూతానామ్ బ్రహ్మ సదనమ్** నాలో ఇదే ఆలోచనలకు జననస్థానమగు కురుక్షేత్రము. దేవతలు వేంచేసియుండే స్థానము, సర్వదేహులకు బ్రహ్మస్థానము, మోక్షస్థానము. ఇక మరొకచోటికి బంధవిముక్తి, మోక్షము కొరకు వెతకవలసిన అవసరంలేదు"–అని తెలుస్తున్నదో, అదే 'కురుక్షేత్రము' అని ఆత్మజ్ఞులు ప్రతిపాదిస్తున్నారు. అక్కడే సర్వకాలసర్వావస్థలయందు మోక్షా శయమును ఆశ్రయించినవాడై ఉండాలి. కురుక్షేత్రమును ఉపాసనా స్థానముగా కలిగిఉండాలి.

"కురుక్షేత్రస్థానము నన్ను విడచుటలేదు! నేను అద్దానిని విడిచి ఉండువాడనుకాను!" అను అర్థముచే, దానిని 'అవిముక్తస్థానము' అను పేరుతో పిలుస్తారు. ఇది బృహస్పతిప్రబోధమ్.

**అవిముక్తము ఎక్కడ వున్నది.**

అత్రిమహర్షి యాజ్ఞవల్క్యుని కలసి బ్రహ్మతత్త్వ విషయమై సంభాషిస్తూ, యాజ్ఞవల్క్యా! **య ఏషో అనన్తో అవ్యక్తాత్మా తమ్ కథమ్ అహమ్ విజానీయామ్?** మా ఈ ఇంద్రియములకు 'అనంతము-అవ్యక్తము' అగు ఆత్మను మేము ఎట్లాతెలుసుకోగలము? ఎట్లా సందర్శించగలము? అని అడుగుగా.. యాజ్ఞవల్క్యుడు **సోఽవిముక్త ఉపాస్యో య ఏషోఽనంతో ఽవ్యక్త ఆత్మా సోఽవిముక్తే ప్రతిష్ఠిత ఇతి** మీరు చెప్పుచున్న ఆ అనంత అవ్యక్తాత్మ మనందరిలోని 'అవిముక్తము' అను స్థానములో ఉపస్థితమై, ప్రతిష్ఠితమైయున్నది. అందుచేత అవిముక్తసమేతముగా ఆత్మవస్తువును ప్రతిష్ఠించి ఉపాసించాలి!

ఆత్మ ప్రతిష్ఠితమగు ఆ అవిముక్తము ఎక్కడ ప్రతిష్ఠితమై యున్నది? సో విముక్తః కస్మిన్ ప్రతిష్టితః? వరణాయాం నాశ్యాం చమధ్యే ప్రతిష్ఠితః, వరణము నాశిక మధ్య స్థానములో ఆ ఆత్మస్థానమగు అవిముక్తము ప్రతిష్ఠితమైయున్నది. (ఆజ్ఞాచక్రాకారము, ఇంద్రియములను దాటిన స్థానము) వారణము, నాశిస్థానము, ఆ మధ్యగా ఏది స్థానము? అందులో 'విశేషమేమిటి? అంటే.. వరణా=**సర్వాన్ ఇన్ద్రియకృతాన్ దోషాన్ వారయతి ఇతి వరణా**, దేహ—ఇంద్రియముల వలనకలుగుచున్న భ్రమాత్మ కమైనసంసారమును, దోష-అల్ప దృష్టిని నివారణము చేయుచున్నదో....అదే 'వారణము' (వరణము). చూపు-వినికిడిస్పర్శ—రసము గంధము ఇట్టి ఇంద్రియ యానుభవమునకు ఆవలగల 'ఆవరణము'.. **నాశి=సర్వాన్ ఇన్ద్రియకృతాన్ పాపాన్**

**నాశయతి** తేన 'నాశీ' ఇంద్రియకృతములైన సర్వపాపక్రియలను నశింపజేస్తుంది కాబట్టి 'నాశి'. పాపకర్మల నుండి విరమింపజేస్తుంది. ప్రతిబంధకదోష-కర్మలనుండి విరమింపజేస్తోంది. కనుక 'ఆస్థానము 'నాశి' శబ్దముచే చెప్పబడుతోంది.

**వారణము-నాశి.. ఈరెండు ఉన్న స్థానము ఏది ?**

**'భృవో – ఘ్రాణస్యచయః "సంధి", స ఏష ద్యౌర్లోకస్యపరస్య చసంధిభవతి..**

భ్రూ (కనుబొమ్మల)-ముక్కు మధ్య అభౌతికమైన సంధిస్థానము ఉన్నది. బ్రహ్మవేత్తలు ఈ సంధ్యా స్థానమును ఆత్మోపాసనకు అతి సులభమగు స్థానముగా గమనించి బ్రహ్మమును ఉపాశిస్తున్నారు, బోధిస్తున్నారు. అదే అవిముక్తము. అట్టి అవిముక్తమును ముముక్షువులు ఉపాశన చేయాలి అదే అవిముక్తోపాసనము. ఈవిధంగాఅవిముక్తము గురించి ఆయావిశేషాలు బోధించారు.

**మన్త్ర మహిమా**

కొందరు బ్రహ్మచారులు తత్త్వాన్వేషులై యాజ్ఞవల్క్యమహర్షిని,మంత్రము వలన మోక్షము లభిస్తుందా? మోక్షప్రదాతయగు ఉత్తమార్ధ ప్రతిపాదకమంత్రమును-తత్త్వమును మాకు ఉపదేశించమని అడుగగా...మననముచే తరింపచేయునది కావున 'మంత్రము' అంటున్నారు. **(మననాత్ త్రాయతే ఇతి మంత్రః)**. శాశ్వత ప్రయోజనకరమైన "ఆత్మజ్ఞానము-శాశ్వతబంధవిముక్తి" కొరకు గురువులు శాస్త్రములచే సూచించబడే మంత్రములను ఉపదేశిస్తున్నారు.

**గురువులు మంత్రములను ఎందుకు ఉపదేశిస్తున్నారు? అమృతత్వప్రాప్తి మన్త్రము ఏది?**

ఇంద్రియములు, అనవసర విషయములనుండి వెనుకకు మరలటానికి, మనస్సు తనచాంచల్యమును విడచి ఏకాగ్రతమవ్వటానికి, బుద్ధినిర్మలము-

సునిశితము-విస్తారము అయి, అమృతస్థాన మునుదర్శించటానికి, ఈ జీవుడు అమృతస్వరూపమగు ఆత్మగా ప్రకాశించటానికి మంత్రములను ఉపదేశిస్తున్నారు. అటువంటి మహామంత్రములలో శతరుద్రీయ మహామంత్రము బ్రహ్మతత్త్వజ్ఞానోపాసనా మంత్రముగా చెప్పబడుతోంది.

**శతరుద్రీయేణా ఏత్యేతత్తానిహవా అమృతస్య నామధేయాని భవన్తి.ఏతైఃహవా అమృతో భవతీతి.**

అది అమృతత్వమును ప్రసాదించగలిగిన మంత్రము. గురువుపై విశ్వాసముతో, మంత్రదేవతపై భక్తిప్రపత్తులతో అమృతస్థానమగు 'సోహమ్' భావన కొరకు మంత్రమును అభ్యసించాలి. శ్రద్ధయే మంత్ర సిద్ధికి కారణము.

సన్న్యాసమ్

విదేహధిపతి కర్మయోగియైన జనకమహారాజు యాజ్ఞవల్క్య మహర్షిని సన్న్యాసము గురించి వాఖ్యానపూర్వక వివరణ ప్రసాదించమని అడుగగా.. వివరిస్తూ.. మానవుడు బ్రహ్మచర్యం, గృహస్థాశ్రమము, వానప్రస్థాశ్రమము ఈ మూడు ఆశ్రమములను సదాశయముతో భవ్యముగా, విజయవంతముగా గడపిన తరువాత 'సన్న్యాసాశ్రమము' స్వీకరించి పరివ్రాజకుడు అగుచున్నాడు. బ్రహ్మమును అధ్యయనము చేయటము (బ్రహ్మచారిత్వము), జగత్తును ఆత్మగా ఎరిగి జగత్గృహములో ప్రవర్తించటము (గృహస్థత్వము), జగదలీకత్వము (వానప్రస్థము), సత్వస్తువును ఆశ్రయించటము (సత్న్యాసము). ఒకవేళ సందర్భములు సానుకూలముగా ఉంటే.., **యది వేతరథా బ్రహ్మచర్యాదేవ ప్రవ్రజేత్.** అన్నట్లుబ్రహ్మచర్యాశ్రమము తరువాత సూటిగా(గృహస్థ-వానప్రస్థంగా కాకుండా) సన్న్యాసము స్వీకరించవచ్చు. పరివ్రాజకుడు కావచ్చును. గృహస్థుడైనా, వానప్రస్థుడైనా,

ఆచారాదులకు సువ్రతుడైనా అవ్రతుడైనా (వ్రత నియమములు పాటించనివాడు), ఎట్టివాడై ఏ స్థితిగతులలో ఉన్నప్పటికీ కూడా.. ఏరోజు ఈ జగద్దృశ్య-జగజ్జీవిత తత్సంబంధిత విషయ-విశేషాలపట్ల అనురక్తి తొలగిపోయి వైరాగ్యం మనస్సులో ఉదయిస్తుందో, ఆ రోజే సన్న్యాసము (పరివ్రాజక జీవితమును) స్వీకరించటము సముచితము. (సత్-న్యాసము-'సత్'ను ఆశ్రయిస్తూ, తదితరమైనది రాగరహితంగా (విరాగిగా) గమనించటము వైరాగ్యమే తగిన సమయము. వేరే వేరే కాల నియమములు లేవు.

**యజ్ఞోపవీతధారణ**

(అత్రిమహర్షి) బ్రహ్మచర్యాశ్రమము స్వీకరిస్తూ యజ్ఞోపవీతము ధరించటమనేది శాస్త్ర విధి కదా! అయజ్ఞోపవీతీ కథమ్ బ్రాహ్మణ ఇతి?, యజ్ఞోపవీతమును త్యజిస్తే బ్రాహ్మణుడెలా అవుతాడు?. అని అడుగగా,, యాజ్ఞవల్క్యుడు యజ్ఞపురుషుడు సర్వాంతర్యామి, సర్వతత్త్వస్వరూపుడగు పరమాత్మయే. ఆయనే సర్వజీవులలోను ఆత్మస్వరూపుడై విరాజిల్లుచున్నాడు. **ఇదమేవా అస్య తత్ యజ్ఞోపవీతమ్, ఇతి యజ్ఞః ఉపవీతేతి**—ఈ తెలియబడేదంతా నాయొక్క 'ధారణయందు—తెలుసుకొనుచూ ఉన్న నేను నిర్వర్తించుసంచారమే, అనుభావన సుస్థిరం చేసుకుని పరివ్రాజకుడు అగుచున్నాడు. 'ఆత్మభావన'=సర్వతరంగాలలోను జలమే సత్యమైనట్లు సర్వజీవులు పరమాత్మస్వరూపములే' అనే భావనతో ఆచమనము చేయుటయే ధారణ. అట్టిధారణమే వాస్తవమైన యజ్ఞోపవీతము. ఇదే సన్న్యాసియొక్క యజ్ఞోపవీతము. ఇదే సమస్త వ్రతములలోని ముఖ్య నియమము. అనగా సర్వవ్రతములలోను ఆత్మభావనయే ప్రథమంగా నిర్వర్తించవలసిన యజ్ఞోపవీతధారణ! 'సర్వాంతర్యామిత్వము' అనబడే యజ్ఞపురుషత్వము! పవిత్రతయే యజ్ఞోపవీతము.

**పరివ్రాజక బాహ్య విశేషాలు.**

**వివర్ణవాసా–వర్ణరహితమైన వస్త్రధారణతో, ముణ్డః–కేశములు పరిత్యజించి, అపరిగ్రహః** దేనినీ స్వీకరించక శుద్ధభావాలు, పవిత్రమైనమనస్సు–బుద్ధికలిగియుండి, ద్వేషద్రోహభావాలు లేనివారై, భిక్షాటకుడై (భి=అంధకారమును, క్ష=క్షయింపజేసుకొను వృత్తిని స్వీకరించువాడు) బ్రహ్మభావమును మాత్రమే ఆశ్రయించి, బ్రహ్మమే తానై ఉంటున్నవానిని 'పరివ్రాట్' అని అంటున్నారు.

**దేనిని సన్న్యసిస్తేసన్న్యాసి –**

**యది ఆతురస్యాత్ మనసా – వాచా వా సన్న్యసేత్.**

అనుష్ఠానముచే మనో–వాక్కుల సంబద్ధమైన అన్ని ఆతురతలను విడచినవాడే సన్న్యాసి! "ఏషపద్దా బ్రహ్మణా హ అనువిత్తఃతేన ఏతి సన్న్యాసీ బ్రహ్మవిత్ సర్వప్రాపంచిక భౌతిక సంపదలను, మమకారములను సన్న్యసించి 'బ్రహ్మమే ఇదంతా! ప్రాణులంతా పరమాత్మ స్వరూపమే!" అను బుద్ధితో, దర్శించుమార్గములో నడచుచున్నవాడే బ్రహ్మవేత్త అగు బ్రాహ్మణుడు అగుచున్నాడు. **ఆత్మానం అన్విచ్ఛేత్** ఆత్మత్వమునే ఉపాసించాలి! ఆశ్రయించాలి. సాధ్యవస్తువును సమీపిస్తూ ఉండగా... సాధన వస్తువులను విడచిపెట్టాలి. అంతటా ఉన్న పరమాత్మను దర్శించే శుద్ధమానసులై చరిస్తున్నారు. కేవలము ప్రాణము నిలుపుకోవడానికి ఆకలి వేసినప్పుడు భిక్షగా ఆహారము స్వీకరించాలి. అంతేగాని ఆహారముకోసం జీవించకూడదు. ప్రాణధారణ ఎందుకు? సంసారబంధవిముక్తికొరకై! ఆత్మజ్ఞానము సంపాదించుకోవటానికై! ఆత్మజ్ఞానము సర్వదుఃఖములు పోవవటానికి, ఇది తెలిసిన సన్న్యాసి పరివ్రాజకుడై, పరమహంస అయి విరాజిల్లుచున్నాడు. సన్యాసియై(సత్–న్యాసి అయి) దేహభావమును త్యజించి ఉంటున్నారు. ఈ రీతిగా ఉన్నవారిని పరమహంస అని అంటారు.

"సోహమ్పరమమ్" సర్వమునకు పరమైయున్న ఆత్మసాగర తరంగస్వరూపుడను నేను" అను నిశ్చితాభిప్రాయము కలిగియున్నవాడు. "పరమహంస" ఇట్టిమార్గములో ఈ జీవుడు పరమహంసకాగలడు. ఈ జీవుడు ఏ ఆశ్రమం నుంచైనా సరే, బుద్ధిచే సన్న్యాసి అయి, పరివ్రాజకుడై, దేహసందర్భమును సద్వినియోగపరచుకొనగలడు.

**స్వస్తి**

# జాబాలోపనిషత్

శ్లో. జాబాలోపనిషత్ఖ్యాతం సంన్యాసజ్ఞానగోచరం ।
వస్తుతస్త్రైపదం బ్రహ్మ స్వమాత్రమవశిష్యతే ॥

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాంసస్తనూభిర్వ్యశేమ దేవహితం యదాయుః ।
స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః ।
స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ జాబాలోపనిషత్ ప్రారంభః**

ఓం బృహస్పతిరువాచ యాజ్ఞవల్క్యం యదను కురుక్షేత్రం దేవానాం దేవయజనం సర్వేషాం భూతానాం బ్రహ్మసదనం । అవిముక్తం వై కురుక్షేత్రం దేవానాం దేవయజనం సర్వేషాం భూతానాం బ్రహ్మ సదనం ।తస్మాద్యత్ర క్వచన గచ్ఛతి తదేవ మన్యేత తదవిముక్తమేవ । ఇదం వై కురుక్షేత్రం దేవానాం దేవయజనం సర్వేషాం భూతానాం బ్రహ్మసదనం । అత్ర హి జంతోః ప్రాణేషూత్క్రమ మాణేషు రుద్రస్తారకం బ్రహ్మవ్యాచష్టే యేనా సావమృతీ భూత్వా మోక్షీ భవతి తస్మాద విముక్తమేవ నిషేవేత అవిముక్తం నవిముంచేదేవమేవైతద్యాజ్ఞవల్క్యః ॥ ॥ 1 ॥

అథ హైనమత్రిః పప్రచ్ఛ యాజ్ఞవల్క్యం య ఏషోఽనంతోఽవ్యక్త ఆత్మాతం కథమహం విజానీయామితి । స హోవాచ యాజ్ఞవల్క్యః సోఽవిముక్త ఉపాస్యో య ఏషోఽనంతోఽవ్యక్త ఆత్మా సోఽవిముక్తే ప్రతిష్ఠిత ఇతి । సోఽవిముక్తః కస్మిన్ప్రతిష్ఠిత ఇతి । వరణాయాం నాశ్యాం చ మధ్యే ప్రతిష్ఠిత ఇతి । కా వై వరణా కా చ నాశీతి ।

సర్వానింద్రియకృతాన్దోషాన్వారయతీతి తేన వరణా భవతి । సర్వానింద్రియ కృతాన్పాపాన్నాశయతీతి తేన నాశీ భవతీతి । కతమం చాస్య స్థానం భవతీతి । భ్రువోర్ఘ్రాణస్య చ యః సంధిః స ఏష ద్యౌర్లోకస్య పరస్య చ సంధిర్భవతీతి । ఏతద్వై సంధిం సంధ్యాం బ్రహ్మవిద ఉపాసత ఇతి । సోఽవిముక్త ఉపాస్య ఇతి । సోఽవిముక్తం జ్ఞానమాచష్టే । యో వైతదేతదేవం వేదేతి ॥ ॥ 2 ॥

అథ హైనం బ్రహ్మచారిణ ఊచుః కిం జాప్యేనామృతత్వం బ్రూహీతి । స హోవాచ యాజ్ఞవల్క్యః । శత రుద్రియేణేత్యేతాని హ వా అమృతస్య నామధేయాన్యే తైర్హ వా అమృతోభవతీతి ఏవ మే వైతద్యాజ్ఞవల్క్యః ॥ ॥ 3 ॥

అథ హ జనకో హ వైదేహో యాజ్ఞవల్క్య ముపసమేత్యో వా చ భగవన్ సన్యాసం బ్రూహీతి । స హోవాచ యాజ్ఞవల్క్యః । బ్రహ్మచర్యం పరిసమాప్య గృహీ భవేత్, గృహీ భూత్వా వనీభవేత్ । వనీ భూత్వా ప్రవ్రజేత్ । యది వేతరథా బ్రహ్మచర్యాదేవ ప్రవ్రజేద్గృహాద్వా వనాద్వా । అథ పునరవ్రతీ వా వ్రతీ వా స్నాతకోవాఽస్నా తకో వా ఉత్సన్నాగ్నిరనగ్నికో వా యదహరేవ విరజేత్తదహరేవ ప్రవ్రజేత్ । తద్ధైకే ప్రాజాపత్యామేవేష్టిం కుర్వంతి । తదుతథా న కుర్యాదాగ్నేయీమేవ కుర్యాత్ । అగ్నిర్హ వై ప్రాణః ప్రాణమే వైతయా కరోతి॥ పశ్చాత్ త్రైధాతవీయామేవ కుర్యాత్ । ఏతయైవ త్రయో ధాతవో యదుతసత్త్వం రజస్తమ ఇతి । అయంతే యోని ర్ఋత్విజో యతో జాతో అరోచథాః । తంజానన్నగ్న ఆరోహాథా నో వర్ధయ రయిం । ఇత్యనేన మంత్రేణాగ్ని మాజిఘ్రేత్ । ఏష వా అగ్నేర్యోనిర్యః ప్రాణః ప్రాణం గచ్ఛస్వాహేత్యేవ మే వైతదాహ । గ్రామాదగ్నిమాహృత్య పూర్వవదగ్నిమాఘ్రాపయేత్ । యద్యగ్నిం న విందేదప్సు జుహుయాత్ । ఆపో వై సర్వా దేవతాః, సర్వాభ్యో దేవతాభ్యో జుహోమి స్వాహేతి హుత్వా సముద్ధృత్యప్రాశ్నీ యాత్సాజ్యం హవిరనామయం మోక్షమంత్రః త్రయ్యైవం విన్దేత్ । తద్బ్రహ్మైతదుపాసితవ్యం । ఏవమే వై తద్భగవన్నితి వై యాజ్ఞవల్క్యః ॥ ॥ 4 ॥

అథ హై నమత్రిః పప్రచ్ఛ యాజ్ఞవల్క్య పృచ్ఛామి త్వాయాజ్ఞవల్క్య అయజ్ఞోపవీతీ కథం బ్రాహ్మణ ఇతి । స హోవాచయాజ్ఞవల్క్యః । ఇదమే వాస్య తద్యజ్ఞోపవీతం య ఆత్మా, ప్రాశ్యాచమ్యాయం విధిః పరివ్రాజకానాం । వీరాధ్వానే వా అనాశకే వా అపాం ప్రవేశే వా అగ్నిప్రవేశే వా మహాప్రస్థానే వా । అథ పరివ్రాడ్వివర్ణవాసా ముండోఽపరిగ్రహః శుచిరద్రోహీభైక్షాణో బ్రహ్మభూయాయ భవతీతి । యద్యాతురః స్యాన్మనసావాచా సంన్యసేత్ । ఏష పంథా బ్రహ్మణాహానువిత్తస్తే నైతిసంన్యాసీ బ్రహ్మవిదిత్యేవమేవైష భగవన్యాజ్ఞవల్క్య ॥ ॥ 5 ॥

తత్ర పరమహంసా నామ సంవర్తకారుణి శ్వేతకేతుదుర్వాస ఋభునిదాఘజడ భరత దత్తాత్రేయ రైవతక ప్రభృతయోఽవ్యక్తలింగా అవ్యక్తాచారా అనున్మత్తా ఉన్మత్త వదాచరంతస్త్రిదండం కమండలుం శిక్యం పాత్రం జలపవిత్రం శిఖాం యజ్ఞోపవీతం చేత్యేతత్సర్వం భూః స్వాహేత్యప్సు పరిత్యజ్యాత్మానమన్విచ్ఛేత్ । యథా జాతరూపధరో నిర్ద్వన్ద్వో నిష్పరిగ్రహస్తత్త్వ బ్రహ్మ మార్గే సమ్యక్సంపన్నః శుద్ధమానసః ప్రాణసంధారణార్థం యథోక్తకాలే విముక్తోభైక్షమాచరన్నుదరపాత్రేణ లాభాలాభౌ సమౌభూత్వాశూన్యా గార దేవ గృహతృణ కూటవల్మీక వృక్షమూలకులాలశాలాగ్ని హోత్ర గృహనదీ పులిన గిరి కుహరకందరకోటర నిర్ఝరస్థండిలేష్వ నికేతవాస్య ప్రయత్నో నిర్మమః శుక్లధ్యాన పరాయణో ఽధ్యాత్మనిష్ఠో ఽశుభకర్మ నిర్మూలనపరః సంన్యా సేన దేహత్యాగం కరోతి స పరమహంసో నామస పరమహంసో నామేత్యుపనిషత్తు ॥॥ 6 ॥

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాంసస్తనూభిర్వ్యశేమ దేవహితం యదాయుః ।
స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః ।
స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇత్యథర్వవేదీయా జాబాలోపనిషత్సమాప్తః**